జనావాసాల్లోనే చెత్త డంపింగ్



నగరంలోని హరనాథపురం మూడోలైన్‌లో ఇళ్ల మధ్య అనధికారిక డంపింగ్ యార్డులు వెలిశాయి. కొందరు ఇష్టానుసారంగా చెత్త వేయడంతో భారీగా చేరింది. ఫలితంగా పేరుకుపోయిన చెత్తా చెదారాలతో దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వెల్లడిస్తున్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.





క్లుప్తంగా

మర్యాదపూర్వకంగా..



వేమిరెడ్డి దంపతులకు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఆనం

నెల్లూరు(దర్గామిట్ట) : నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలను రాష్ట్ర దేవదాయ, ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలోని మాగుంట లేఅవుట్‌లో ఉన్న వీపీఆర్ నివాసంలో ఈ మేరకు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ



నెల్లూరు సిటీ : నగరంలోని సింహపురి చిల్డ్రన్‌హోమ్‌లో హ్యాండ్స్ ఆన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారులకు పౌష్టికాహారం, స్టేషనరీని ఫౌండేషన్ అధ్యక్షుడు రమేష్ ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు చికెన్ బిరియానీ, కోడిగుడ్లు, పండ్లు, స్వీట్లు అందజేశామన్నారు. పాఠశాలల ప్రారంభం సందర్భంగా పిల్లలకు అవసరమైన స్టేషనరీ సామగ్రిని అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మానస, బాషా, సిరిల్, భాను, సాయి పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల అందజేత



నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట) : నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టేడియం వర్కర్స్‌కు, నిరుపేదలకు నిత్యావసర సరుకులను ఆదివారం పంపిణీ చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు డీవీ సుబ్బరాజు చేతుల మీదుగా సరుకులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 రోజుల నుంచి వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు పౌష్టికాహారం అందించామన్నారు. చివరి రోజు నిరుపేదలకు నెలకు సరిపడే నిత్యావసర సరుకులను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ రమేష్‌బాబు, కె.జయదేవ్, రాఘవేంద్రశెట్టి, మేకల నరేందర్‌రెడ్డి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

దాతల సహకారం మరువలేనిది



మజ్జిగ ప్యాకెట్ల అందజేత

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట) : దాతల సహకారం మరువలేనిదని ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. నెలరోజులుగా ఫ్రెండ్స్ వాకర్స్ ఆధ్వర్యంలో ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన మజ్జిగ, తాగునీటి చలివేంద్రాన్ని ఆదివారం ముగించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యదర్శి షేక్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ వేసవి శిక్షణా శిబిరాల్లో పాల్గొంటున్న క్రీడాకారులతో పాటు పాదచారులు సైతం 600 మజ్జిగ ప్యాకెట్లను, తాగునీటిని, చిక్కీలను అందజేశారన్నారు. వారి సహకారం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బిరదవోలు రామ్మోహన్‌రెడ్డి, కోశాధికారి శానంపూడి సుబ్బారాయుడు, వాకర్స్ ఇంటర్నేషనల్ కో–ఆర్డినేటర్ నలుబోలు బలరామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

మనుబోలమ్మకు ప్రత్యేక పూజలు



మనుబోలు : మనుబోలు పెద్ద చెరువు గట్టున వెలసిన గ్రామదేవత మనుబోలమ్మ ఆలయంలో ఆదివారం గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఏడాది బాగా వర్షాలు కురిసి పాడి పంటలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ప్రజలు పూజలు చేశారు. అర్చకుడు ఫణీంద్ర శర్మ గ్రామ దేవతలైన మనుబోలమ్మ, నాగార్పమ్మలకు అభిషేకాలు జరిపించి ప్రత్యేకాలంకరణ చేశారు. పూజలు జరిపించి భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేస్తున్న సంఘ నేతలు

నెల్లూరు(వేదాయపాళెం) : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నెల్లూరు జిల్లా అగ్నికుల క్షత్రియ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరువత్తూరు శివశంకర్ ఆకాంక్షించారు. నగరంలోని మూలాపేటలో ఉన్న శ్రీవీరశైవ కల్యాణ మండపంలో అగ్నికుల క్షత్రియ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను ఆదివారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అగ్నికుల క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో గత 16 ఏళ్లుగా పదో తరగతిలో ఉన్నత మార్కులు సాధించిన అగ్నికుల క్షత్రియ, వన్నెకుల క్షత్రియ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, నగదు ప్రోత్సాహం, జ్ఞాపికలను అందజేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా నీట్, జేఈఈలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తమిళనాడు రచయిత డాక్టర్ ఆర్సీ తమిళ్ సెల్వి, చిన్నపిల్లల వైద్యురాలు డాక్టర్ భవానిలక్ష్మి, నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ మల్లెంబాకం వెంకట్రావ్, పొదలకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అసిస్టెంట్ సివిల్ సర్జన్ గాజుల మణ్యం పవన్‌కుమార్, శివాలయం ఈఓ ఆరంబాకం వేణుగోపాల్, అగ్నికుల క్షత్రియ జిల్లా నేతలు వేణు సౌజన్య, పూజారి కామేశ్వరి, రాము, రమేష్, గండవరపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ ఉద్యోగులకు సన్మానం



ఉద్యోగ విరమణ చేసిన వారిని సన్మానిస్తున్న నాయకులు

నెల్లూరు(అర్బన్) : వివిధ ప్రభుత్వ శాఖల్లో చిరుద్యోగులుగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన వారిని నగరంలోని డ్రైవర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు కొప్పుల చిరంజీవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ శాఖలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన డి.సుబ్బారావును, తెలుగుగంగ శాఖలో పనిచేసిన పెంచలకృష్ణారెడ్డిని, జీజీహెచ్‌లో పనిచేసిన సుబ్రహ్మణ్యంరాజును సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అసోసియేషన్ నాయకులు కాటంరెడ్డి సాయికృష్ణారెడ్డి, అజయ్‌బాబు, ఈవీఎం శరత్‌బాబు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేసిన వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నయ్య, కార్యవర్గ సభ్యులు మల్లికార్జున, కృష్ణయ్య, రమేష్, పోతురాజు, అంకయ్య, వెంకటేశ్వర్లురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు పురస్కారాలు



నెల్లూరు(బృందావనం) : ఫాదర్స్ డేను పురస్కరించుకుని మద్రాస్ బస్టాండ్ వద్ద ఉన్న నెల్లూరు హాస్పిటల్స్ కాన్ఫరెన్స్ హాల్లో ఆదివారం మోపూరు పావని స్మారక బాల పురస్కారాలను అందజేశారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న జగన్నాథం పూర్వి నందిత (శాస్త్రీయ నృత్యం), పి.సుమతి(క్రీడారంగం), భానుశ్రీ (చిత్రలేఖనం), జి.వర్షిత (వక్తృత్వం), డి.లావణ్య (విద్యారంగం) లకు ప్రోత్సాహక నగదు అందజేశారు. అనంతరం ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా నెల్లూరు బాలభవన్ డైరెక్టర్ గోవిందరాజు సుభద్రాదేవి మాట్లాడుతూ వివిధ రంగాల్లో ప్రతిభావంతులైన బాలికలను గుర్తించి వారిని ప్రోత్సహించేలా పావని స్మారక బాలపురస్కారాలను అందజేయడం అభినందనీయమన్నారు. నిర్వాహకులు మోపూరు రామశేషు, పెంచలనరసింహం, శ్రీనివాసులు, పెంచలలక్ష్మి, భార్గవి, శాంతిభావన, హర్షితతో పాటు కవులు, రచయితలు ఈతకోట సుబ్బారావు, తోట సులోచన, ఎ.శ్రీధర్‌బాబు, ఎస్.గాయత్రి, షంషుద్దీన్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం



నెల్లూరు(బృందావనం) : త్రైత సిద్ధాంతం–ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక–నెల్లూరు శాఖ ఆధ్వర్యంలో నగర పరిధిలోని వివిధ ప్రాంతాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత గురించి ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి నగర కమిటీ అధ్యక్షుడు డి.చంద్రమౌళి మాట్లాడుతూ నగరంలోని శ్రామికనగర్, వైఎస్సార్ నగర్, బుజబుజనెల్లూరు తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశామన్నారు. కార్యక్రమంలో సభ్యులు అన్నపూర్ణ, రమాదేవి, మహేంద్ర, అఖిల, వేణు, రఘురామయ్య, కీర్తిశ్రీ, శేఖర్, శ్రీదేవి, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలకు సన్మానం



నెల్లూరు(బృందావనం) : బాలాజీనగర్‌లోని లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రతిభ కార్యాలయంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక సార్లు రక్తదానం చేసిన సతీష్‌కుమార్, రూపేష్, రమాదేవిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ ఫౌండర్ రామ్మోహన్‌రావు, మాజీ అధ్యక్షుడు రాజాచంద్ర, శ్రీధర్, లక్ష్మీనారాయణ, సుభాషిణి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

117 జీఓను రద్దు చేయాలి



మంత్రి ఆనంతో బీటీఏ నాయకులు

నెల్లూరు (టౌన్) : ప్రభుత్వ విద్యావ్యవస్థను గాడిలో పెట్టేందుకు 117 జీఓను రద్దు చేయాలని బీటీఏ నాయకులు కోరారు. బీటీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్ ఆధ్వర్యంలో దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలను వారి నివాసంలో ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్, అసోసియేట్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, ఆర్థిక కార్యదర్శి ఆదినారాయణ, జిల్లా నాయకులు మాల్యాద్రి, మనోజ్‌కుమార్, రఘురాం, కృష్ణయ్య, ఖాజారహంతుల్లా, మల్లికార్జున, శ్రీనివాసులు, రవి, ఎరుకులయ్య, పెంచలప్రసాద్, కరుణాకర్, హరి, చక్రపాణి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య పెద్దలకు వ్యాధులపై అవగాహన



డాక్టర్ జానకీరామమ్‌ను సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

నెల్లూరు(బృందావనం) : నగరంలోని ఆచారివీధిలో ఉన్న నెల్లూరు క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ హాల్లో ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ సూకల జానకీరామమ్ హాజరయ్యారు. పెద్దలకు కాలేయం, గ్యాస్, కడుపునొప్పి తదితర విషయాలపై అవగాహన కలిగించారు. ఆయా వ్యాధుల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీధర్‌రావు మాట్లాడుతూ నగర పరిధిలోని ఆర్యవైశ్య పెద్దలకు వివిధ కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు పలు వ్యాధులకు, వాణిజ్యపరంగా అవగాహన కలిగేలా నిపుణులతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏప్రిల్, మే, జూన్ నెలలో పుట్టినరోజు జరుపుకున్న అసోసియేషన్ సభ్యులను సత్కరించామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి చుండూరు కృష్ణమూర్తి, కోశాధికారి అద్దెపల్లి సుబ్బారావు, ఆడిటర్ డి.సుధాకర్‌రావు, సంతోష్‌కుమార్, కె.ప్రవీణ్‌శంకర్ మరో 60 మంది సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ జానకీరామమ్‌ను సన్మానించారు.

కుటుంబ చిత్రాలను ప్రోత్సహించాలి



సన్మానం అందుకున్న 'శ్రీమతి నెల్లూరు' విజేతలు



నాన్న షార్ట్‌ఫిలిమ్ క్లాప్ కొడుతున్న అమరావతి కృష్ణారెడ్డి

నెల్లూరు(బృందావనం) : సమాజానికి ఉపయుక్తమైన, సందేశాత్మక కుటుంబ చిత్రాలను ప్రోత్సహించాలని 25 కళా సంఘాల అధ్యక్షుడు, రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి తెలిపారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని పురమందిరంలో 'నాన్న' షార్ట్‌ఫిలిమ్‌ను ఆయన శనివారం రాత్రి క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తండ్రి ప్రాధాన్యతను తెలిపేలా 'నాన్న' షార్ట్‌ఫిలిమ్ నిర్మాణం జరగడం హర్షణీయమన్నారు. చిత్ర దర్శకుడు కుమార్, నటీనటులు శిరీష, ఉపేంద్రలతో పాటు సాంకేతిక నిపుణులను అభినందించారు. అనంతరం శ్రీమతి నెల్లూరు 2024 విజేతలుగా నిలిచిన వాయిగుండ్ల సుప్రియ, నాగప్రియ, వేము మహాలక్ష్మిలను సత్కరించారు. కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పేరూరి ప్రదీప్, మెట్టు రామచంద్రప్రసాద్, నలుబోలు బలరామయ్యానాయుడు, అనంత్, డాక్టర్ మారం సుధాకర్, 25 కళా సంఘాల కన్వీనర్లు దోర్నాల హరిబాబు, అమీర్‌జాన్, నేదురుమల్లి హరనాథ్‌రెడ్డి, భాస్కర్, గాయకులు విజయ, స్వప్న, నిరోషా తదితరులు పాల్గొన్నారు.

యానాది ఉద్యోగుల సంఘ నూతన కార్యవర్గ ఎన్నిక



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యానాది ఉద్యోగ సంఘం నేతలు, మేయర్ స్రవంతి

నెల్లూరు(వేదాయపాళెం) : నగరంలోని పుర మందిరం ప్రాంగణం రీడింగ్ రూమ్‌లో యానాది సంఘాల మహా కూటమి ఆధ్వర్యంలో యానాదుల గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రథమ మహాసభను ఆదివారం నిర్వహించారు. ఇందులో భాగంగా సంఘ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తొలుత వీఆర్సీ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి, వెన్నెలకంటి రాఘవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నగర మేయర్ స్రవంతి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా చెంచయ్య మాట్లాడుతూ అడక్విసీ పేరుతో పదోన్నతుల్లో రోస్టర్‌ను నిలిపివేయడం తగదన్నారు. యానాది ఉద్యోగుల పట్ల వివక్ష చూపే వారిపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం యానాది ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా పులి చెంచయ్య, ప్రధాన కార్యదర్శిగా తిరుమలశెట్టి శ్రీనివాసులు, రాష్ట్ర చైర్మన్‌గా కొమరిగిరి శ్రీనివాసులు, కోశాధికారిగా చలంచర్ల ప్రసాద్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో యానాది సంఘాల మహా కూటమి రాష్ట్ర అధ్యక్షులు బాపట్ల వెంకటపతి, జయంపు కనకయ్య, నంబూరి నాగయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కళావతి, వెంకట రమణమ్మ, కుడుములు గోపాల్, దాసరి పోలయ్య, మానికల మహేష్, జయవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

కొమ్మి నారాయణ సేవలు ఎనలేనివి



కొమ్మి నారాయణ దంపతులకు సన్మానం

నెల్లూరు (టౌన్) : ఉపాధ్యాయుడు కొమ్మి నారాయణ సేవలు ఎనలేనివని ఎమ్మెల్యే కరుగొండ్ల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు తెలిపారు. పాతదేవరాయపాళెంలోని యూపీ స్కూల్‌లో కొమ్మి నారాయణ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ గతనెల 31న పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఫాదర్స్‌డేను పురస్కరించుకుని స్థానిక మినీబైపాస్‌లోని వీపీఆర్ కల్యాణ మండపంలో ఆయన పదవీ విరమణ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొమ్మి నారాయణ తన ఇద్దరు బిడ్డలను ఉన్నత ఉద్యోగాల్లో నిలిపి అత్యున్నతమైన తండ్రిగా నిలిచారన్నారు. నారాయణ కుమారుడు కొమ్మి ప్రశాంత్ ఐపీఎస్‌గా, కోడలు ధాత్రిరెడ్డి ఐఏఎస్‌గా, కుమార్తె ప్రశాంతి ఇండియన్ బ్యాంక్ మేనేజర్‌గా పనిచేస్తుండడం గర్వకారణమన్నారు. అనంతరం కొమ్మి నారాయణ, నిర్మల దంపతులను పలువురు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి చంద్రశేఖర్, బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటయ్య, కృష్ణాపురం నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి వ్యక్తికి గాయాలు

వెంకటాచలం : బైక్ అదుపుతప్పి ఓ వ్యక్తి గాయపడిన ఘటన గొలగమూడి క్రాస్‌రోడ్డు వద్ద ఆదివారం జరిగింది. నెల్లూరు మూలాపేటకు చెందిన నవీన్‌కుమార్ బైక్‌పై గూడూరుకు వెళ్తుండగా గొలగమూడి క్రాస్ వద్ద టిప్పర్ అడ్డురావడంతో బైక్ అదుపుతప్పి నవీన్‌కు గాయాలవ్వగా చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలించారు.